తెలంగాణ ఉన్నత విద్యామండలి

డిగ్రీ ఆన్‌లైన్ సేవలు, తెలంగాణ (DOST) - 2020

ప్రెస్ నోట్ విడుదల - DOST-2020 దశ -1 సీట్ల కేటాయింపు

సమావేశంలో పాల్గొన్న సభ్యులు:

1. ప్రొ.టి. పాపిరెడ్డి, చైర్మన్, TSCHE
2. శ్రీ నవీన్ మిత్తల్, IAS, కమిషనర్, కళాశాల విద్యాశాఖ & SPD-RUSA
3. శ్రీ. రాజేంద్ర నిమ్జే, రిటైర్డ్ ఐఎఎస్, డైరెక్టర్ జనరల్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్
4. ప్రొ. ఆర్.లింబాద్రి, కన్వీనర్, DOST & వైస్ చైర్మన్, TSCHE
5. డా. పి. బాల భాస్కర్, AGO, కళాశాల విద్యాశాఖ
6. గజేంద్ర బాబు పిజికె, DOST సమన్వయకర్త, కళాశాల విద్యాశాఖ
7. శ్రీ.పి. హేమంత్ కుమార్, ప్రాజెక్టు మేనేజర్, CGG (ఆన్ లైన్)

ఫేజ్ –I లో సీటు పొందిన అభ్యర్థులందరికీ DOST బృందం అభినందనలు తెలియజేస్తున్నది. ఫేజ్ –I సీట్ల కేటాయింపు వివరాలతో పాటు ఫేజ్ –II, ఫేజ్ –III షెడ్యూల్ ని DOST కన్వీనర్ ప్రకటించారు.

1. ఫేజ్ –I లో నమోదు చేసుకున్న మొత్తం అభ్యర్థుల సంఖ్య: 1,71,275 *(1,21,363 in 2019)* ఈ క్రింది 3 చానెళ్ల ద్వారా
    i. ఆధార్ మొబైల్ లింక్డ్ OTP ప్రమాణీకరణ: 51% (2019లో 35%)
    ii. టి-యాప్ ఫోలియో ఫోటో ఇమేజ్ ప్రమాణీకరణ (TSBIE): 18% (2019 లో N.A.)
    iii. మీ-సేవ కేంద్రాలలో బయోమెట్రిక్ ప్రమాణీకరణ: 31% (2019 లో మీ-సేవ కేంద్రాలలో 62% + హెచ్ఎల్‌సిలలో 3%)
2. ఫేజ్ –I లో వెబ్ ఆప్షన్లు ఇచ్చిన అభ్యర్థుల మొత్తం సంఖ్య: 1,53,323 *(1,11,429 in 2019)*
3. ఫేజ్ –I లో కేటాయింపు పొందిన మొత్తం అభ్యర్థుల సంఖ్య: 1,41,340 ( వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 92.18%) *(2019 లో 1,05,433 ఈ దశలో సీట్ల కేటాయింపు జరిగింది)*
4. వెబ్ ఆప్షన్లు ఉపయోగించిన అభ్యర్థులలో చాలా తక్కువ వెబ్ ఆప్షన్లు ఇచ్చినందున సీటు కేటాయింపు జరగని అభ్యర్థులు : 11,983 (వెబ్ ఆప్షన్లు ఇచ్చినవారిలో 7.82*%)*
5. ప్రయారిటీ -1 సీట్ల కేటాయింపు పొందిని అభ్యర్థుల సంఖ్య: 1,08,289 (కేటాయించిన వాటిలో 76.62% ) *(2019లో 75,184 అనగా 67.47%)*
6. ప్రయారిటీ -2 సీట్ల కేటాయింపు పొందిన మొత్తం అభ్యర్థుల సంఖ్య: 32,769 (కేటాయించిన వాటిలో 23.18% ) *(2019లో 30,459 అనగా 29.41%)*
7. ఎంచుకున్న జిల్లా మరియు కోర్సులో ప్రభుత్వ కళాశాలలో కేటాయింపూ పొందిన మొత్తం అభ్యర్థుల సంఖ్య: 282 (కేటాయించిన వాటిలో 0.20%)

8. ఫ్యాకల్టీ వారీగా కేటాయింపులు:

| | | |
|---|---|---|
| i. | ఆర్ట్స్ | : 17,508 (12.39%) |
| ii. | కామర్స్ | : 53,327 (37.73%) |
| iii. | లైఫ్ సైన్సెస్ | : 29,401 (20.80%) |
| iv. | ఫిజికల్ సైన్సెస్ | : 35,349 (25.01%) |
| v. | D. ఫార్మసీ | : 217 (0.15%) |
| vi. | ఇతరులు | : 5,538 (3.92%) |
| vii. | మొత్తం | : 1,41,340 (100%) |

9. నూతనంగా DOST 2020 లో ప్రవేశపెట్టిన కోర్సులలో మొత్తం ప్రవేశాలు

బి.ఎస్సి. (డేటా సైన్స్) : 2,598 కేటాయింపు (మొత్తం సీట్లు 6,780)

10. లింగ వారీగా కేటాయింపులు

| | | |
|---|---|---|
| i. | పురుషులు | : 65,167 (46.10%) *(2019లో 40,375 ; 38.3%)* |
| ii. | స్త్రీలు | : 76,173 (53.90%) *(2019లో 65,058 ; 61.7%)* |

11. DOST-2020 లో మొత్తం కళాశాలల సంఖ్య : 982 (2019లో 988)
12. DOST-2020 లో వివిధ కోర్సుల మొత్తం సంఖ్య : 501 *(2019 లో 174 )*
13. DOST-2020 లో మొత్తం సీట్ల సంఖ్య : 4,07,390 *(2019లో 3,83,514 )*
14. DOST-2020 లో కేటాయించిన మొత్తం సీట్ల సంఖ్య : 1, 41,340 (వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 92.18%) (మొత్తం సీట్లలో 34.70%). *(*2019 లో 1,05,433 అనగా 27.49% ఈ దశలో సీట్ల కేటాయింపు*)*
15. DOST-2020 లో మొదటి దశ కేటాయింపు తర్వాత ఖాళీగా ఉన్న సీట్ల మొత్తం సంఖ్య: 2,66,050 *(*2019 లో *2,78,081స )*
16. ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ (సిబిసిఎస్) విధానం: డిగ్రీ కాలేజిలలో సిబిసిఎస్ అందించడం ద్వారా, విద్యార్థులకు తమకు నచ్చిన మల్టీడిసిప్లినరీ కోర్సులను ఎంచుకునే అవకాశం దొరికింది. పూర్వం, విద్యార్థికి ఇలాంటి అవకాశం లేదు.

    i. **ఉదా-1:** పూర్వం కళాశాలలు, ఫిజికల్ సైన్సెస్ విభాగంలో, గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం మరియు గణితం, భౌతిక శాస్త్రం, కంప్యూటర్ సైన్స్ కేవలం రెండు కోర్సులు విద్యార్థులకు అందించేవి. కానీ ఇప్పుడు, సిబిసిఎస్ మరియు బకెట్ సిస్టమ్ ప్రవేశపెట్టడంతో, విద్యార్థి గణితం, రసాయన శాస్త్రం మరియు కంప్యూటర్ సైన్స్ కూడా ఎంచుకునే అవకాశం ఏర్పడింది.

    ii. **ఉదా-2:** పూర్వం కళాశాలలు, బయలాజికల్ సైన్సెస్ విభాగంలో వృక్ష శాస్త్రం , జంతు శాస్త్రం ,రసాయన శాస్త్రం, మైక్రో-బయాలజి, బయో రసాయన శాస్త్రం , కంప్యూటర్ సైన్స్ వంటి ఏవైనా రెండు కోర్సులను అందించేవి. ఇప్పుడు కళాశాలల్లో సిబిసిఎస్ బకెట్ విధానంలో నాలుగింట మూడు ఐచ్చికాలను విద్యార్థులే ఎంచుకునే పద్ధతి ప్రవేశపెట్టడంతో, విద్యార్థులు i) వృక్ష శాస్త్రం , జంతు శాస్త్రం , రసాయన శాస్త్రం లేదా ii) వృక్ష శాస్త్రం , బయో-కెమిస్ట్రీ, రసాయన శాస్త్రం లేదా iii) వృక్ష శాస్త్రం , బయో-కెమిస్ట్రీ , కంప్యూటర్ సైన్స్

లేదా iv) మైక్రో- బయాలజి, జంతుశాస్త్రం, రసాయన శాస్త్రం లేదా v) మైక్రో-బయాలజి, జంతు శాస్త్రం , కంప్యూటర్ సైన్స్ లేదా vi) వృక్షశాస్త్రం, రసాయన శాస్త్రం, కంప్యూటర్ సైన్స్ లేదా vii) జంతుశాస్త్రం, రసాయన శాస్త్రం మరియు కంప్యూటర్ అప్లికేషన్లు లేదా viii) వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, కంప్యూటర్ సైన్స్ లేదా ix) వృక్షశాస్త్రం, రసాయన శాస్త్రం, కంప్యూటర్ సైన్స్ లేదా x) జంతు శాస్త్రం , రసాయన శాస్త్రం, కంప్యూటర్ సైన్స్ లేదా xi) మైక్రో-బయాలజి, బయో-కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ లాంటి విభిన్నమైన కోర్సులను ఎంచుకున్నారు.

17. అభ్యర్థులకు సూచనలు:

i. సీట్ల కేటాయింపు వివరాలను అభ్యర్థులు ఎస్ఎంఎస్ ద్వారా రిజిస్టర్డ్ మొబైల్ లో పొందుతారు. డిమాండ్‌పై అభ్యర్థి, వాట్సాప్ ద్వారా కేటాయింపు వివరాలను పొందవచ్చు.

ii. సీటు పొందిన అభ్యర్థులందరూ, DOST అభ్యర్థి లాగిన్‌లో రూ.500/ - లేదా రూ.1,000/ - (తగిన విధంగా) చెల్లించి ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా సీటును రిజర్వ్ చేసుకోవాలి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు/విశ్వవిద్యాలయ కళాశాలల్లో సీటు కేటాయింపు పొంది ఇపాస్ ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం అర్హత పొందిన విద్యార్థులు (కుల మరియు ఆదాయ ధృవీకరణ పత్రాల ధృవీకరణ తరువాత) కేటాయించిన సీటును రిజర్వు చేసుకోవడానికి ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ కోసం ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు

iii. ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా అభ్యర్థి సీటును రిజర్వ్ చేయడంలో విఫలమైతే, అభ్యర్థి సీటును వదులుకున్నట్లే. మరియు DOST లో అతని/ఆమె నమోదు స్వయంచాలకంగా రద్దు అవుతుంది.

iv. ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ తేదీలు 21.09.2020 నుండి 26.09.2020.

v. సీటు పొందిన అభ్యర్థి మరింత మెరుగైన సీటు కోసం చూస్తున్నట్లయితే, అతను/ఆమె తదుపరి దశలో స్లైడింగ్ ద్వారా వెబ్ ఎంపికలను ఉపయోగించుకోవచ్చు, కాని ముందుగా ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయవలసి ఉంటుంది.

vi. DOST వెబ్‌సైట్‌లో పేర్కొన్న కళాశాల రిపోర్టింగ్ తేదీల ప్రకారం, తుది కేటాయింపుల అనంతరం అభ్యర్థులు తమ కళాశాలల్లో రేపోర్టు చేయవలసి ఉంటుంది.

vii. కళాశాల రిపోర్టింగ్ తేదీల ప్రకారం అభ్యర్థి కాలేజికి రిపోర్ట్ చేయడంలో విఫలమైతే, అతను/ఆమె తమకు కేటాయించిన సీటును వదులుకోవాలి.

18. ఫేజ్ -2 రిజిస్ట్రేషన్లు మరియు వెబ్ ఎంపికలు 21.09.2020 నుండి ప్రారంభమవుతాయి.

శ్రీ నవీన్ మిత్తల్ IAS
కమీషనర్, కళాశాల విద్యాశాఖ & SPD-RUSA

ప్రొ.ఆర్.లింబాద్రి,
కన్వీనర్, DOST & వైస్ చైర్మన్, TSCHE